# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 357 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.01.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# మే డే...! కార్మికుల దినోత్సవం కాదు...!

## దేశం కోసం ఉగ్రవాదంపై గర్జించే రోజు..!

### చుంచు కుమార్ అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు





హైదరాబాద్ నివాస్ న్యూస్,

ఏప్రిల్ 30త్రివర్ణ పతాకం మన హృదయాల ఊపిరిగా ఉలిక్కిపడాలి..! ఉగ్రవాదానికి ఎదురుగా ప్రతి భారతీయుడు నరసింహ స్వరూపంలో అవతరించాలి!" అంటూ దేశభక్తి జ్వాలలు పుట్టించిన అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ గర్జించారు. ప్రపంచానికి కార్మికుల దినోత్సవంగా ప్రసిద్ధి చెందిన మే 1వ తేదీ, ఈసారి భారతదేశ చరిత్రలో ఓ క్రాంతికారి పుటను రాయబోతోంది. ఇది కేవలం కార్మిక పోరాటాల రోజు కాదు ం దేశభక్తి మహోత్సవంగా నిలవబోతోంది. కుల, మత, ప్రాంత భేదాల్ని మరిచి, విద్యార్థి నుంచి వృద్ధుడి వరకు ప్రతి భారతీయుని హృదయం త్రివర్ణ తేజంతో ఉప్పొంగాలి.

"దేశభక్తి మాటల్లో కాదు ం ప్రాణత్యాగానికి సిద్ధమయ్యే ధైర్యంలో ఉంది!" – చుంచు కుమార్

చుంచు కుమార్ ప్రజలను ఉద్దేశించి శక్తివంతమైన పిలుపునిచ్చారు:

భారత మట్టిని ఉగ్రవాదపు కన్ను తొక్కితే ం ప్రతి పౌరుడు ఆయుధంలేని సైనికుడిగా మారాలి!

త్రివర్ణ పతాకం కేవలం ఒక జెండా కాదు ం ప్రతి భారతీయుని గుండె చప్పుడు!

భారతదేశాన్ని కాపాడటం ం ప్రతీ పౌరుని పవిత్ర ధర్మం!

దేశం అంటే భూభాగం కాదు ం ప్రతి పౌరుని శ్వాసలో గర్జించే ధైర్యం!

మే 1: దేశభక్తి మహోత్సవానికి నాంది!

ఈ మే డే ప్రతి ఊరిలో త్రివర్ణ పతాకాల ఊరేగింపులతో, ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని రెపరెపలాడిస్తూ, భారతీయుల ఐక్యతను ప్రపంచానికి చాటి చూపించబోతుంది.

ప్రపంచానికి స్పష్టమైన సందేశం ఇవ్వబోతున్నాం:

"భారతదేశం మీద కన్నెత్తి చూస్తేం ప్రతి పౌరుడు ఆయుధంలేని సైనికుడవుతాడు!"

"ఓటు కోసం కాదు ం జాతి గౌరవం కోసం పోరాడతాం!"

"నా దేశం కోసం ప్రాణత్యాగానికి ముందుంటాను!"

చుంచు కుమార్ ఔజస్విగా ప్రతిజ్ఞ చేశారు:

"నా దేశం కోసం అవసరమైతే ప్రథమ వరుసలో నిలబడి ప్రాణాలు అర్పించేందుకు సిద్ధంగా ఉన్నాను!"

భారతదేశం ప్రపంచానికి ఇస్తున్న సందేశం:

భారతదేశం కేవలం భౌగోళిక సరిహద్దు కాదు ం ధైర్యం, త్యాగం, ఐక్యత అనే త్రిమూర్తి!

ప్రతి భారతీయుడు ఆయుధంలేని సైనికుడు ం దేశ రక్షణకు ప్రాణాలర్పించడానికి సిద్ధమైన వాడే!

త్రివర్ణ పతాకం ం ఉగ్రవాదానికి చెంపపేట, ప్రపంచ దేశాలకు ఆదర్శం!

భారత మట్టిని కాపాడటానికి ప్రతీ పౌరుడు ఉగ్రనరసింహుడిగా అవతరించాలి!

మే డే: చరిత్రలో చిరస్థాయిగా నిలవాలి!

ఈ మే డే, కేవలం కార్మికుల గొంతుకల రోజు కాదు. ఇది భారతదేశపు ఉగ్ర గర్జనగా ప్రపంచ దేశాలు గర్వంగా చూసే రోజు కావాలి.

భారతదేశం గర్వంగా ప్రపంచ దేశాలకు చెబుతుంది:

"జై హింద్! జై భారత్!"






## సింహాచలం ఘటన దురదృష్టకరం పవన్ కల్యాణ్



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 30

సింహాచలం చందనోత్సవంలో గోడ కూలి 8 మంది భక్తులు మృతిచెందిన ఘటన దురదృష్టకరమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఘటనపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నానని, వర్షాల కారణంగానే గోడ కూలినట్లు సమాచారం అందిందన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించినట్లు ట్వీట్‌లో తెలిపారు.

## ఏపీలోని పెళ్లి వేడుకలకు హాజరైన తెలంగాణ సీఎం



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 30

టీడీపీ నేత దేవినేని ఉమా మహేశ్వరరావు కుమారుడి పెళ్లి వేడుకులకు హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆంధ్ర మంత్రి నారా లోకేష్

## సుప్రీంకోర్టు కొత్త సీజేఐగా బీఆర్ గవాయ్



ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 30

సుప్రీంకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి(52వ)గా జస్టిస్ బీఆర్ గవాయ్ నియమితులయ్యారు.సీజేఐగా ఆయన నియామకానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపగామే 14న జస్టిస్ గవాయ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. కాగా, మహారాష్ట్రలోని అమరావతికి చెందిన గవాయ్ 1985లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. 1987 నుండి 1990 వరకు ముంబై హైకోర్టులో స్వతంత్ర న్యాయవాదిగా పని చేయగా, 2019లో సుప్రీంకోర్టుకు ప్రమోట్ అయ్యారు.

## ఆదివాసి బిడ్డగా ఆదివాసులకు అండగా నిలుస్తా మంత్రి సీతక్క

### ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేయాలి సీతక్క



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 30

మినిస్టర్స్ అధికారిక నివాసమైన ప్రజా భవన్ లో మంత్రి సీతక్క తో భారత్ బచావో సంస్థ ప్రతినిధులు గాదె ఇన్నయ్య, డాక్టర్ ఎమ్ ఎఫ్ గోపీనాథ్, జంజర్ల రమేష్ బాబు సమావేశం అయ్యారు. ఆపరేషన్ కగార్ ను నిలిపివేసేలా తన వంతు ప్రయత్నం చేయాలని మంత్రి సీతక్కను విజ్ఞప్తి చేసిన చేసిన తక్షణమే మంత్రి సీతక్క స్పందిస్తూ ఆదివాసీల ప్రయోజనాల దృష్టిలో ఆపరేషన్ కగార్ ను తక్షణం నిలిపివేయాలన్నారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యం గా తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలి. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగం లోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని, అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయని అన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి, వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అలాగే ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించన్నారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలనీ ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దు, ఆ జాతి బిడ్డగా ఆదివాసులకు అండగా నిలుస్తాను, ఆపరేషన్ కగార్ తో ఆదివాసీలు తీవ్రభయాందోళనతో ఉన్నారని పేర్కొన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించి, రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపాలన్నారు.

## సహకార ఎన్నికలు లేనట్లేనా!

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి : జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు (డిసిసిబి), జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్)లకు ఛైర్‌పర్సన్లను టిడిపి కూటమి ప్రభుత్వం నియమిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో పుష్కర కాలంగా వాయిదా పడుతూ వస్తున్న సహకార ఎన్నికలు ఇప్పట్లో లేనట్లేనని తెలుస్తోంది. కూటమిలోని టిడిపి, జనసేన, బిజెపిలు డిసిసిబి, డిసిఎంఎస్ ఛైర్‌పర్సన్ పదవులను పంచుకొని నియామకాలు చేపట్టాయి. ఇప్పటికే పది ఉమ్మడి జిల్లాల డిసిసిబి, డిసిఎంఎస్ అధ్యక్షులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంపిక చేశారు.త్వరలోనే తతిమ్మా మూడు జిల్లాలకు ఛైర్‌పర్సన్లను వేయబోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన, ఎంఎల్ఎ టిక్కెట్లు ఇవ్వలేకపోయిన, పార్టీని అంటిపెట్టుకొని సేవ చేసిన వారిని గుర్తించి 'సహకార' పదవులిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. చట్ట ప్రకారం ఈ పదవుల కాలపరిమితి ఆరు మాసాలు. ఆ లోపు కోఆపరేటివ్ ఎన్నికలు నిర్వహిస్తే అక్కడితో పదవులు పోతాయి. ఒక వేళ ఎన్నికలు నిర్వహించకుండా ఉంటే ఈ ఆర్నెల్లే కాకుండా మరో ఆరు నెలలు సదరు పదవుల్లో వారినే కొనసాగించొచ్చు. కొత్త వారినీ ఆ స్థానాల్లో నియమించొచ్చు. 'సేవ'ను గుర్తించి పదవులకు ఎంపిక చేశామని సిఎం పేర్కొన్న తరుణంలోఆర్నెల్ల లోపు ఎన్నికలు నిర్వహించే అవకాశం లేదు. వీరి పదవీ కాలం ముగిసినా సాధారణంగా సహకార ఎన్నికలు జనవరి, ఆ ప్రాంతంలో నిర్వహిస్తారు.

# మాగనూర్ లో ఘనంగా బసవేశ్వర స్వామి జయంతి. వేడుకలు.



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండల కేంద్రంలో బసవేశ్వర స్వామి జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని వర్కర్ వెళ్లే దారిలో బసవేశ్వరుని కి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం బసవేశ్వర విగ్రహానికి అభిషేకం పూజలు నిర్వహించారు ఈ వేడుకల్లో కాశిరెడ్డి. మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్. జంగం గురు ప్రసాద్ కృష్ణయ్య మధుసూదన్ రెడ్డి కోమటి రాము. తదితరులు పాల్గొన్నారు. దక్షిణ భారతదేశంలోని కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని ప్రజలు సాంప్రదాయకంగా జరుపుకునే బసవేశ్వర స్వామి పుట్టినరోజు సందర్భంగా ప్రజలందరికీ బసవ జయంతి శుభాకాంక్షలు. సామాజిక తత్వవేత్త మానవతావాది కర్ణాటక రాష్ట్రంలోని లింగాయత్ సాంప్రదాయ వ్యవస్థాపక సాధువైన బసవన్న 12వ శతాబ్దపు అభ్యుదయ వాది సామాజిక గొప్ప సంఘసంస్కర్త బసవయ్య స్వామి సమాజంలో కుల అసమానతలు లేని రాజ్యం కోసం శ్రమించాడు మనుషులంతా సమానమని అందరికీ సమాన ఫలాలు దక్కాలని ఆశించాడు సమాజంలోని లింగ వివక్షతను వర్ణ వివక్షతను వ్యతిరేకించాడు ఒక వైపు రాజ్యపాలనలో ప్రధాన భూమిక పోషిస్తూ బసవయ్య తన బోధనలతో కుల మతాలకు అతీతంగా ప్రజలందరినీ.ఏకం చేశాడు. ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాడు. తాను నమ్మిన దైవభక్తితో మానవ శరీరమే దేవాలయం అని నమ్మి సమాజం మార్పు కోసం శ్రమించాడు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం ఎమ్మెల్యే

నీవాస్ న్యూస్ ప్రతినిధి

గద్వాల్ జిల్లా కేంద్రంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇద్దరు నర్సింగ్ విద్యార్థినీలు మరణించిన వారిలో ఒకరు మక్తల్ నియోజకవర్గ మాగనూరు మండలం గురురావు లింగంపల్లి గ్రామానికి చెందిన గోసాయి మారెప్ప కుమార్తె మహేశ్వరి చనిపోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మహేశ్వరి పార్థివదేహానికి పూలమాలలతో నివాళి అర్పించిన అనంతరం మహేశ్వరి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందించారు.



# శ్రీ లలిత అమ్మ వారికి బంగారు ఆభరణాలు బహూకరణ






నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:

పాల్వంచ పట్టణం బొల్లోరిగూడెం లో వెలసి ఉన్న శ్రీ లలిత కామేశ్వర స్వామి వారి శివాలయం లో బుధవారం పాల్వంచ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి లింగ ఉమా మహేశ్వర రావు,రాజ్య లక్ష్మి దంపతులు శ్రీ లలితా అమ్మ వారికి అమ్మ వారి కళ్లు,ముక్కెర,బొట్టు సుమారుగా లక్ష ఐదు వేల రూపాయల విలువ గల బంగారు ఆభరణాలను అక్షయ తృతీయ సందర్భంగా అమ్మవారికి బహుమతిగా ఆలయ ధర్మకర్తలు శివలెంక సుజాత, శివలెంక అశ్విని కుమార్ లకు అందించారు. భాగ్యమ్మ అనే భక్తురాలు శ్రీ లలిత అమ్మ వారికి సుమారు యాభై వేల రూపాయల విలువ గల బంగారు కనుబొమ్మలు (బంగారు ఆభరణాలు) బహూకరించారు.ఆలయ భక్తులు సుమారు లక్షా, యాభై ఐదువేల రూపాయల విలువ గల బంగారు ఆభరణాలను అక్షయ తృతీయ రోజు బహూకరించడం విశేషం.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు,ఆలయ కమిటి సభ్యులు బంగారు ఆభరణాలను బహూకరించిన భక్తులకు శేష వస్త్రాలను అందచేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆకొండి సాయి చైతన్య శర్మ కమిటి సభ్యులు శనగ రామచందర్ రావు,సమ్మిడి జనార్ధన్ రెడ్డి,యాట సుధాకర్ రెడ్డి, సంగ్లోత్ రంజిత్,భాగ్యమ్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

# నూతన వదు వరులను ఆశీర్వదించిన తెలంగాణరాష్ట్రమంత్రి సీతక్క



ములుగు నివాస్ న్యూస్ ఏప్రిల్ 30

బుధవారం రోజు ములుగు మండలం కాశీం దేవిపేట గ్రామానికి చెందిన బాలసాని మొండయ్య కుమారుడు బాలసాని పార్థు గౌడ్ వివాహానికి ములుగు జిల్లా కేంద్రములో మంకిడి సాంబయ్య కుమారుడి రిసెప్షన్ కు హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించిన మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆటోలో నుంచి జారిపడి లారీ కింద పడి బాలిక మృతి



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా కృష్ణా మండలం టైర్ రోడ్డు సమీపంలో. ప్రమాదం జరిగింది స్థానికులు తెలిపిన ప్రకారం. మల్లెపల్లికి చెందిన లోకపల్లి నందిని 16 కుటుంబ సభ్యులు కలిసి కర్ణాటక కడుచూరు గ్రామానికి వెళ్లి తిరిగి వచ్చేందుకు మక్తల్. చెందిన ప్యాసింజర్ ఆటో ఎక్కారని చెప్పారు గుడెబలుర్ సమీపంలో ఆటో వెనకాల కూర్చున్న నందిని జారిపడింది ఆ క్రమంలో వెనకాల నుంచి వస్తున్న లారీ ఆమెపై టైర్లు ఎక్కడంతో నందిని.అక్కడికక్కడే మృతి చెందింది ఇంగ వివరాలు తెలియాల్సి ఉంది

# పదో తరగతి ఫలితాల్లో రేలకాయలపల్లి ప్రభంజనం

## సమిష్టి కృషితోనే 100% ఫలితాలు: హెచ్ ఎం శ్రీనివాసరావు నాయక్




నివాస్ న్యూస్ కామేపల్లి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం నాడు పదో తరగతి ఫలితాలను విడుదల చేశారు.ఇందులో భాగంగా ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం రేలకాయలపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు 100% ఫలితాలతో విజయకేతనం ఎగురవేశారు. విద్యార్థులు కష్టపడి చదివిన దానికి ఫలితం దక్కిందని 100% రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు నాయక్ ఉపాధ్యాయులకు చరవాణి ద్వారా అభినందనలు తెలిపారు.

# అన్నలను మెప్పించిన కేసీఆర్ సంక్షేమం



హైదరాబాద్ నివాస్ న్యూస్

ఏప్రిల్ 30 ఆదివాసీ గ్రామాలకూ అభివృద్ధి ఫలాలు పదేండ్లు ప్రశాంతంగా తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ ప్రభుత్వ విధానాల నేపథ్యంలో వందలాది మంది నక్సలైట్ల లొంగుబాటు రైతుబంధు, బీమాతో పెరిగిన ధీమా గిరిజన, ఆదివాసీల రిజర్వేషన్లు పెంపు అటవీ, భూముల పరిరక్షణకు కంకణం ఆపరేషన్ కగార్‌ను ఆపాలన్న కేసీఆర్ డిమాండ్‌కు అన్నివర్గాల నుంచి మద్దతు అడవి గుండెల్లో అభివృద్ధి గానం వినిపించింది. అరణ్య గర్భాన ప్రగతి ఫలాలు పరిఢవిల్లాయి. కొండల్లో, కోనల్లో, గిరిజన తండాల్లో, అణగారినవాడల్లో అన్నల అభివృద్ధి ఎజెండా రెపరెపలాడింది. ఉమ్మడి పాలనలో అన్యాయాలు, అక్రమాలను చూసి వానవాసానికి పూనుకున్న అన్నలు సైతం.. బీఆర్ఎస్ హయాంలో ప్రతి పల్లెలో వికసించిన ప్రగతి ఫలాలు చూసి జన జీవన స్రవంతిలోకి అడుగుపెట్టారు. నాడు ఉమ్మడి పాలనలో అభివృద్ధికి నోచుకోని ఆదివాసీ గూడెలు, గిరిజన తండాలు, అటవీప్రాంత గ్రామాలు.. స్వరాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ అమలు చేసిన అన్నల అజెండాకు సలామ్ కొట్టాయి. ఉమ్మడి పాలనలో అభివృద్ధి కోసం ఆయుధాలెత్తిన వారు.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి అరణ్యవాసాన్ని వీడారు. నాడు జరిగిన అభవృద్ధిపై నిరుపేదలకు ఆహారం, ఇల్లు లేని వారికి ఇల్లు, బలహీనులకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించే న్యాయమైన డిమాండ్ల సాధనకు నక్సలైట్లు పోరాడుతున్నందున.. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ నక్సలైట్ల ఎజెండానే అమలు చేస్తాం.

తెలంగాణభవన్ వేదికగా మలిదశ ఉద్యమ సారథిగా 15 ఏండ్ల క్రితం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలివి

నేను మీకొక విషయం స్పష్టం చేయాలె.. తెలంగాణలో నక్సలిజం పెరిగింది. తెలంగాణ ప్రజలంటే తుపాకులు చేతిలో పట్టుకొనే పుడుతారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే తెలంగాణలో నక్సలిజం పెరిగిపోతది. పరిశ్రమలు రావు, పెట్టుబడులు ఉండవు.. మళ్లీ తెలంగాణలో కరువు తాండవిస్తది అని వితండవాదం చేస్తున్నారు. మనం స్వరాష్ట్రం సాధించుకుంటే చిన్నరాష్ట్రం అయితది. మనమే నక్సలైట్ల ఎజెండాను అమలు చేస్తే.. ఇక నక్సలిజం ఎక్కడుంటది? తెలంగాణ సాధిస్తే నేను చేసే పని అదే.

దుబ్బాకలో ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్ ప్రభాకర్‌రెడ్డి నాడు బీఆర్ఎస్‌లో చేరిక సందర్భంగా కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు

ఎన్‌కౌంటర్లు, రక్తపాతాల ద్వారా నక్సల్ సమస్య పరిష్కారం కాదని, మారుమూల ఆదివాసీ గ్రామాలకు సైతం సంక్షేమం, అభివృద్ధి ఫలాలను అందించడం ద్వారా, మానవీయ కోణంలో ప్రభుత్వ సేవలను అందించడం ద్వారానే మౌలిక మార్పు సాధ్యమని కేసీఆర్ తన పాలనాకాలంలో రుజువు చేశారు. మలి దశ ఉద్యమం సాగుతున్న రోజుల్లో స్వరాష్ట్రం సిద్ధిస్తే అన్నల అజెండాను అమలు చేస్తామని చెప్తూ వచ్చిన కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధపడి సాధించుకున్న స్వరాష్ట్రంలో బృహత్తరమైన అభివృద్ధి పనులు చేపడుతూ మాట నిలుపుకున్నారు. ఇప్పుడు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాగిస్తున్న మారణకాండను ప్రతిపక్షనేతగా నిరసించారు. కేసీఆర్ చేసిన ప్రకటనకు నబ్బండ వర్గాల నుంచి మద్దతు లభిస్తున్నది. స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేసీఆర్ ప్రభుత్వ పాలన ఉండటంతో రాష్ట్రంలోని ప్రజలందరి జీవన ప్రమాణాలు పెరిగాయి. 75 ఏండ్ల స్వతంత్ర భారతంలోని తెలంగాణలో అభివృద్ధికి నోచుకోని ఆదివాసీ గూడేలు, గిరిజన తండాలు, అటవీప్రాంత గ్రామాలు స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత ఇతర గ్రామాలతో అభివృద్ధిలో పోటీ పడుతున్నాయి. నాడు కేసీఆర్ ప్రభుత్వమే తెలంగాణకు హరితహారం పేరుతో అటవీ, భూముల సంరక్షణకు పూనుకున్నది. వెరసి నక్సలిజం వైపు మొగ్గుచూపే వారి సంఖ్య తగ్గిపోయింది.

స్వరాష్ట్రంలో వీడిన వనవాసం

కోరి, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సబ్బండ వర్గాలకు ప్రభుత్వం కల్పించిన అవకాశాలను చూసి, అనేక మంది నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలిశారు. 2018 నుంచి 2022 వరకు దాదాపు 250 మంది లొంగిపోయారు. వీరిలో 65 మంది మెయిన్ క్యాడర్ నేతలు ఉన్నారు. ఒక్క 2022లోనే సుమారు 35 మంది లొంగిపోయారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో 550 మందికిపైగా అరణ్యవాసం వీడారు. తెలంగాణలో బీఆర్ఎస్ అందించిన ప్రజారంజక పాలనను చూసి, మావోయిస్టు ముఖ్య నేతలంతా ఛత్తీస్‌గఢ్, ఒడిశాలకు మకాం మార్చారు.

ప్రభుత్వ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్

తెలంగాణలో నక్సల్ ప్రభావిత జిల్లాలైన కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 'కమ్యూనిటీ పోలీసింగ్'ను పక్కాగా అమలు చేశారు. ఆదివాసీ, గిరిజన గ్రామాల్లోని ప్రజల కోసం రోడ్లు, మంచినీరు, విద్యుత్తు, జలశుద్ధి యంత్రాలు, పిల్లలు చదువుకునేందుకు వసతులు, యువతకు ఉపాధి కల్పన, క్రీడా మైదానాల ఏర్పాటులో పోలీసులు, గ్రేహౌండ్స్ దళాలు కేసీఆర్ ఆదేశాల మేరకు పటిష్టంగా పని చేశాయి.

లొంగిపోయిన వారికి పునరావాస పథకం

జనజీవన స్రవంతిలో కలిసిన వారి కోసం కేసీఆర్ ప్రభుత్వం పునరావాస పథకాన్ని పక్కాగా అమలు చేసింది. ఇంటి పట్టా, వ్యవసాయ భూమి, వ్యాపారం చేసుకునేందుకు రుణాలు ఇవ్వడం, వసతులు కల్పించడం, వారిపై ఉన్న చిన్నచిన్న కేసులు కొట్టివేయడం వంటి కార్యక్రమాలు అమలయ్యాయి.

తగ్గిపోయిన కొత్త రిక్రూట్‌మెంట్లు

మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువగా ఉండే ఆరు జిల్లాల్లో తాగునీరు, వైద్యం, విద్య, గురుకులాలు, వ్యవసాయ, రవాణా సౌకర్యాలను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన కల్పించింది. ఆదివాసీ, గిరిజనులు, గిరిజనేతరులు సైతం మార్పు దిశగా పయనించారు. పొరుగు రాష్ట్రాలతో పోల్చితే.. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పనులు సత్ఫలితాలను ఇవ్వడాన్ని అన్నలు సైతం స్వాగతించారు. యుక్త వయసులోనే ఉద్యమంలోకి అడుగుపెట్టేవారి సంఖ్య తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా తగ్గిపోయింది. అడవిలో క్షణక్షణం భయంతో చనిపోవడం కంటే.. ధైర్యంగా ఉద్యోగాలు చేస్తూ తమ వారికి సేవ చేయాలని ఆలోచనతో వాపస్ వచ్చినవారి సంఖ్యే అధికంగా ఉన్నదని నిఘా వర్గాలు తెలిపాయి.

ఆ ఆరు జిల్లాల రైతుల్లో ధీమా!

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతీ రైతుకు రూ.5 లక్షలు బీమా సదుపాయం అందించి, రైతుల కుటుంబాలకు ధీమా ఇచ్చింది. రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సాయం అందించి, వ్యవసాయంలో నష్టాలుపాలు కాకుండా కాపాడింది. నక్సల్ ప్రభావిత ఆసిఫాబాద్, కొత్తగూడెం, మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో సుమారుగా 4 లక్షల మంది రైతులున్నారు. వీరిలో ఎస్టీ రైతులు సుమారు 63 వేల మంది ఉన్నారు. 2018 నుంచి వీరికి రైతుబంధు అందించింది.

లవిద్య, వైద్యంపై దృష్టి

తెలంగాణ ట్రైబర్, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో కేజీ టు పీజీ మిషన్‌లో భాగంగా అద్భుతమైన హాస్టల్ వసతితో నాణ్యమైన విద్యను అందించింది. గురుకులాల్లోని ఒక్కో విద్యార్థి కోసం కేసీఆర్ సర్కారు ఏటాసుమారు రూ.1.2లక్షలు ఖర్చు చేసింది. వీటికి తోడు ఏజెన్సీలో వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నది. ప్రతీ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేసింది. బిడ్డలకు నాణ్యమైన పోషకారాన్ని అందించింది.

ఉద్యోగాల కల్పనలోనూ ముందంజ

స్వరాష్ట్రం సాధించిన తర్వాత మన ఉద్యోగాలు మన ప్రాంత బిడ్డలకే చెందాలన్న సంకల్పంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిదేండ్లలోనే సుమారు 22 లక్షల ప్రైవేట్ ఉద్యోగాలు కల్పించింది. 2022 నాటికే వివిధ రిక్రూట్‌మెంట్ బోర్డుల ద్వారా సుమారు లక్షా 35 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించింది. ఆ తర్వాత పోలీసు కొలువులే 15వేల వరకు భర్తీ అయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం గిరిజన (ఎస్టీ) రిజ్వరేషన్లను 6% నుంచి పది శాతానికి పెంచింది. దీంతో మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయి.

మా లక్ష్యం నెరవేరుతున్నది

నాటి పరిస్థితులకు, నేటి పరిస్థితులకు చాలా తేడా ఉన్నది. కండ్లమందే బోలెడు అవకాశాలున్నాయి. మా బిడ్డలు గురుకులాల్లో చదువుతున్నారు. ప్రభుత్వం కల్పించిన వ్యవసాయ భూమిలో ఏటా రెండు పంటలు సాగు చేసుకుంటున్నాం. రైతుబంధు ఏడాదికి రూ.పదివేలు అందాయి. రైతుబీమాకు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే డబ్బులు కట్టింది. అడవులను వదిలిన మాలాంటి కొందరు అన్నలు వ్యవసాయం, వ్యాపారం చేసుకుంటున్నారు. ఇప్పుడు నలుగురిలో గౌరవంగా బతుకుతున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో మా లక్ష్యం నెరవేరింది.

జన జీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టు దంపతులు

11 నెలల్లో 14 మంది అన్నలు హతం

ఏడాది ప్రజాపాలనతో మావోయిస్టులపై ఉక్కుపాదం

16 మందిని చంపారంటున్న పౌరహక్కులు సంఘం

ప్రజాస్వామ్యం, ప్రజాహక్కుల పునరుద్ధరణే 7వ గ్యారెంటీగా ప్రచారం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన అంటూనే తొలి ఏడాదిలోనే 14 మంది మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేసింది. ఈ విషయాన్ని పోలీసు క్రైమ్ వార్షిక నివేదికలోనే అధికారికంగా వెల్లడించింది. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే మొత్తం 16 మందిని బూటకపు ఎన్‌కౌంటర్ల ద్వారా చిత్రహింసలు పెట్టి హతమార్చినట్టు పౌరహక్కుల సంఘం నేతలు ఆరోపిస్తున్నారు. ప్రజాస్వామ్యం పునరుద్ధరణ పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఈ తరహాలో మోసం చేస్తుందని ఊహించలేకపోయామని ప్రజా సంఘాలు, పౌరహక్కుల నేతలు అంటున్నారు. కోవర్టుల ద్వారా మత్తు మందు పెట్టి మరీ మావోయిస్టులను హతమార్చుతున్నారని, వారిని అరెస్టు చేసి, కోర్టు ఎదుట హాజరుపర్చకుండా ఎన్‌కౌంటర్ల పేరుతో వారి జీవించే ప్రాథమిక హక్కును పోలీసులు ఎలా కాలరాస్తారని ప్రశ్నిస్తున్నారు. కాగా, బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో కేవలం ఇద్దరు మావోయిస్టులు మాత్రమే ఎన్‌కౌంటర్‌కు గురయ్యారు.

# ప్రధాని పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

తుళ్లూరు : ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర మున్సిపల్ శాఖ మ్కంరతి పి.నారాయణ మంగళవారం పరిశీలించారు. ఏర్పాట్లను బుధవారం నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాజధాని పనుల పున్ణ ప్రారంభానికి ప్రధాని మోడీ శుక్రవారం రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి.. సభా వేదిక, పార్కింగ్ ప్రాంతాలు, వేదిక వద్దకు చేరుకునే మార్గాలను గురించి అధికారులతో చర్చించారు. వర్షం వస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, గందరగోళానికి తావులేకుండా చూడాలని సూచించారు. మే 2న సాయంత్రం 3.25 గంటలకు అమరావతికి ప్రధాని వస్తారని, పర్యటనకు సంబంధించి 90 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. రూ.43 వేల కోట్ల పనులను ప్రధాని ప్రారంభిస్తారన్నారు. రాజధాని పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు. రైతులతో సిఎం చంద్రబాబు సోమవారం రెండు గంటలపాటు మాట్లాడారని, 29 గ్రామాల రైతులను ప్రధాని సభకు ఆహ్వానించారని చెప్పారు. అమరావతిపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని రైతులు అడిగారని, చట్టబద్ధత అంశాన్ని పరిశీలించాలని సిఎం అధికారులకు సూచించారని మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా కమిషనర్ వీర పాండ్యన్, కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్పి సతీష్ కుమార్, జెసి భార్గవ్ తేజ పాల్గొన్నారు.ఇదిలా ఉండగా ప్రధాని పర్యటన ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం రాష్ట్ర హెూం మంత్రి వి.అనిత పరిశీలించారు. బందోబస్తు వివరాలపై మంత్రికి ఎస్పీ, వివరించారు. 64 సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. మంత్రి మాట్లాడుతూ ఆరువేల మంది పోలీసులతో పటిష్ట స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, కేంద్ర రక్షణ బృందాలు ఇప్పటికే వచ్చాయని చెప్పారు. ప్రధాని పర్యటన తేదీ సమీపిస్తుండడంతో ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. సచివాలయం ఎదురు ఉన్న హెలీప్యాడ్ దగ్గర నుంచి సభా వేదిక వరకు 1.1 కిలోమీటర్ల మేర ప్రధాని రోడ్ షో నిర్వహిస్తారు. దీంతో ప్రధాని కూర్చునే ప్రధాన వేదిక వరకు రాత్రికి రాత్రే తారురోడ్డు వేశారు. మొత్తం మూడు వేదికలను నిర్మించారు. సభకు రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 5 లక్షల మంది తరలివస్తారని అంచనా వేస్తున్నారు. సభా వేదిక వద్దకు వచ్చేందుకు 11 చోట్ల పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. వేసవి దృష్ట్యా తాగునీరు, వైద్య సేవలకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

## తమిళ హీరో అజిత్‌కు ప్రమాదం



చెన్నై ఏప్రిల్ 30,నివాస్ న్యూస్ ప్రతినిధి:-

ఢిల్లీలో పద్మభూషణ్ అవార్డు అందుకొని తిరిగి చెన్నైకు వచ్చిన హీరో అజిత్ ఎయిర్ పోర్టు వద్ద స్వాగతం పలకడానికి పెద్ద సంఖ్యలో వచ్చిన అభిమానులు.. తోపులాట తోపులాటలో అజిత్ కాలికి స్వల్ప గాయం.. ప్రముఖ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అజిత్...

## రేపు కేంద్ర కేబినెట్ సమావేశం



న్యూ ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 30

పహల్గామ్ ఉగ్రదాడి ఘటన తర్వాత మొదటిసారి కేంద్ర కేబినెట్ ఏప్రిల్ 30న సమావేశం కానుంది. బుధవారం ఉదయం 11.00 గంటలకు ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఇక ఉగ్ర దాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడి (ఎల్బీసీ) పాకిస్తాన్ వరుస కాల్పులకు తెగబడుతోంది. భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొడుతోంది. ఈ సమావేశంలో ప్రస్తుత పరిణామాలపై సమీక్షించి.. మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

## సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీగా ఆంధ్రకు చెందిన శ్రీనివాస్ రాజు (రిటైర్డ్ ఐఏఎస్) నియామకం....



హైదరాబాద్ ఏప్రిల్ 30,నివాస్ న్యూస్ ప్రతినిధి:-

ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతికుమారి గతంలో టీటీడీ జేఈఓగా పనిచేసిన శ్రీనివాస్ రాజు

## మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 30

ఆంధ్రప్రదేశ్ విశాఖ జిల్లా సింహాచలంలో సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటు చేసుకున్న విషయం తెలిసిందే. భారీ వర్షానికి గోడ కూలడంతో 8 మంది మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనుంది.

## సింహాచలం దుర్ఘటన నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది లోకేష్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 30

సింహాచలం లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద జరిగిన దుర్ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. గాయపడిన వారికి విశాఖ కేజీ హెచ్ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోందని, అవసరమైతే మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించాలని అధికారులను ఆదేశించామని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ప్రభుత్వం వారి వెంటే ఉందని లోకేష్ భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు.

## సింహాచలం ఘటనపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 30

విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో ఘోర విషాదం చోటు చేసుకుంది. గోడ కుప్పకూలి ఏడుగురు భక్తులు మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. ఈ విషాదంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు . చందనోత్సవం సందర్భంగా రూ. 300 టికెట్ క్యూలైన్ పై గోడ కుప్పకూలి భక్తులు మృత్యువాత పడటంపై తీవ్రవిచారం వ్యక్తం చేశారు. స్వామివారి నిజరూప దర్శనానికి వచ్చిన భక్తులు ఇటువంటి దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని, మరణించిన భక్తుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వడగండ్లతో భారీ వర్షం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 30

హైదరాబాద్ తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో పలు చోట్ల వర్షం కురుస్తోంది. మరికొన్ని చోట్ల వడగండ్లు పడుతున్నాయి. మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, గద్వాల్, వనపర్తి, నల్గొండ, రంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. ఇక, రాబోయే మూడు రోజులు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడతాయన హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అయితే, నాలుగు రోజుల పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని.. ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది వాతావరణ శాఖ కేంద్రం.

## డ్రోన్లలో రోల్ మోడల్ ఎన్జి రంగా వర్సిటీ



గుంటూరు జిల్లా ప్రతినిధి : వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు రూపొందించిన డ్రోన్ల ద్వారా రైతులకు మేలు జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు అన్నారు. ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 60వ డైమండ్ జూబ్లి ఉత్సవాలు లాంలో మంగళవారం ప్రారంభమవగా హాజరైన మంత్రి వ్యవసాయ ప్రదర్శనను ప్రారంభించారు. వర్సిటీ సావనీర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఆచరణతో కూడిన విద్యను అందిచేది వ్యవసాయ విశ్వవిద్యాలయం మాత్రమేనని, పొలాల్లోనే వారికి బోధిస్తారని చెప్పారు.

## విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకుని పదవి విరమణ పొందిన ఎస్ ఐ లక్ష్మారెడ్డి ని గజమాల తో సత్కరించిన తెలంగాణ రాష్ట్రం మంత్రి సీతక్క

ములుగు నివాస్ న్యూస్




ఏప్రిల్ 30బుధవారం రోజు ములుగు జిల్లా కేంద్రంలోని డి ఎల్ ఆర్ గార్డెన్ జరిగిన పదవి విరమణ కార్యక్రమానికి హాజరు ఎస్.ఐ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన లక్ష్మా రెడ్డి ని శాలువా గజ మాల తో సత్కరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందిన లక్ష్మారెడ్డి ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు సర్వీస్ పూర్తి చేసిన ఎస్.ఐ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## టి జి ఎస్ ఆర్ టి సి విజిలెన్సు విభాగమునందు హెడ్ కానిస్టేబుల్ మరియు డ్రైవర్ ఉద్యోగ విరమణ



హనుమకొండ జిల్లా ఏప్రిల్ 30 నివాస్ న్యూస్ప్రతినిధి:- టి జి ఎస్ ఆర్ తీ సి విజిలెన్స్ విభాగము నందు హెడ్ కానిస్టేబుల్ మరియు డ్రైవర్ గా విధులు నిర్వహించి, నీతి నిజాయితీగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి, సుదీర్ఘ సేవలు అందించి మరియు అందరి మన్ననలు పొంది మరియు ఉన్నత అధికారులచే అవార్డులు పొంది, భద్రత సిబ్బందికి ఆదర్శవంతంగా నిలిచిన శ్రీ భూక్యా. రామకృష్ణ యొక్క ఉద్యోగ విరమణ కార్యక్రమం ఈరోజు పరకాల డిపోలో జరిగినది. అదేవిధంగా శ్రీ ఓ.సాంబయ్య సీనియర్ డ్రైవర్ ఉద్యోగ విరమణ కార్యక్రమం కూడా పరకాల డిపోలో జరిగినది. ఇట్టి ఈ కార్యక్రమంలో ఇరువురికి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ వారు హృదయపూర్వక ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో లావుడియా.గోవర్ధన్ నాయక్ డిపో ప్రెసిడెంట్, డిపో చీఫ్ అడ్వైజర్స్ పిసూరయ్య, జాటోత్ రవి పాల్గొని శాలువా మరియు పుష్పగుచ్చాలతో ఇరువురిని సన్మానించడం జరిగింది, భూక్యా. రామకృష్ణ హెడ్ కానిస్టేబుల్ ఉద్యోగ విరమణను పురస్కరించుకొని వారి యొక్క నిబద్ధతను, వారి యొక్క సౌమ్యత్వన్ని దృష్టిలో ఉంచుకొని అదేవిధంగా ఓ సాంబయ్య యొక్క సర్వీసును కొనియాడుతూ ఒక ప్రకటనలో డిపో సెక్రటరీ. ఈ ఆర్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఓ రవీందర్, డిపో చైర్మన్ డి మోహన్ డిపో వైస్ ప్రెసిడెంట్ కిషన్ మరియు డిపో ట్రెజరర్ సునీత , వారిని కొనియాడినారు, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఇస్తారి, బీసీ మౌళి, ఎస్ వెంకటేశ్వర్లు, జె రమేష్, ఏకే స్వామి మరియు బి డి స్వామి మొదలైన వారు పాల్గొని శుభాకాంక్షలు తెలపడం జరిగింది

## లావుడియా వారి హల్దీ ఫంక్షన్ లో పాల్గొన్న బంధుమిత్రులు జర్నలిస్ట్ లావుడియా పల్లవి రాజు నాయక్














హనుమకొండ జిల్లా ఏప్రిల్ 30నివాస్ న్యూస్ప్రతినిధి:- హనుమకొండ జిల్లా గోపాల్పూర్ లో ఈరోజు లావుడియా సరిత గణపతి కూతురు నందిని హల్ది ఫంక్షన్ లో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ లావుడియా పల్లవి రాజు నాయక్ లావుడియా జ్యోతి బాలు నాయక్ శారద రాము నాయక్ చాందీ దాసు నాయక్ సరోజన విజయ రఘురాం లావుడియా వనిత గోవర్ధన్ విజయ హేమ నాయక్ పల్లవి రాజు నాయక్ సరిత గణపతి సునీత సునీల్ కల్పన గోపాల్ నాయక్ కవిత జైపాల్ కుమారి రాజు నాయక్ సుజాత ఉదయ్ సింగ్ సంధ్య సందీప్ సరిత జల్ సింగ్ మమత సంతోష్ అజ్మీర ఆనంద రవి నాయక్ హాట్కర్ రజిత రాజన్న మాలోత్ సునీత హనుమంతు వేణు కిరణ్ కోర్ర భారతి ధరమ్ సింగ్ అఖిల రాహుల్ పోరిక రాజన్న రవి భుక్య చరణ్ శిరీష రాందాస్ పీకి జగన్ నవీన్ జైపాల్ రంజిత్ రాజు నాయక్ జవహర్ లాల్ అజ్మీర వసంత చీమన్ నాయక్ సరిత సజన్ నాయక్ లత వెంకటేష్ రాజేష్ వెంకటేష్ అనిల్ పృథ్వి సురేష్ కళ్యాణ్ జీవన శ్రీ శ్రీవిద్య రాందాస్ శిరీష లావణ్య చరణ్ సింగ్ రాజన్న రవి రేణుక రాజన్న మొదలైన వారు హల్ది ఫంక్షన్ లో పాల్గొని ఆటపాటలతో కార్యక్రమం నిర్వహించారు

## యాసంగి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

### ఎర్రమంజిల్ కాలనీ పౌర సరఫరాల శాఖా ప్రధాన కార్యాలయంనుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు, కలెక్టర్





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 30,నివాస్ న్యూస్ ప్రతినిధి:- యాసంగి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ఎర్రమంజిల్ కాలనీ పౌర సరఫరాల శాఖా ప్రధాన కార్యాలయంనుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్లకు మార్గదర్శనం చేస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరాల శాఖా రూపొందించిన విధి విధానాలను విస్తరిస్తున్న పౌర సరఫరాల శాఖా ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ ధాన్యం కొనుగోళ్లు సునిశితమైన అంశం, ఆయా జిల్లాల కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఎటువంటి అవాంతరాలు కలుగ కుండా చూసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రానున్న 15-20 రోజులు ధాన్యం కొనుగోళ్లు ఉదృతంగా ఉంటాయి, ఈ సమయంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. గోడౌన్ లు అందుబాటులో లేని చోట అందుబాటులో ఉన్న మిల్లులకు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న ధాన్యం దిగుబడికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ధాన్యం కొనుగోళ్లకు రాష్ట్ర వ్యాప్తంగా 8,381 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేస్తామన్నారు. 2021-22 ను పోల్చి చూస్తే ఈ రబీ సీజన్ లో అదనంగా 1,772 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి సన్నాలకు సత్వరమే బోనస్ చెల్లింపులు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలో నగదు జమచేయాలని మంత్రి తెలిపారు. ఈ

# పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం శ్రీ చైతన్య

## "పాఠశాల కాదు... జీవన శిక్షణా శిబిరం..! ఇదే శ్రీ చైతన్య!"(సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో విద్యార్థుల అసాధారణ విజయాలు)







హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 30

"పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిభ చైతన్య ఘనత!" "చదువు మించి చైతన్యం – విలువలతో కూడిన విజయం!" "చైతన్య పాఠశాల– తల్లిదండ్రుల గర్వకారణం సమాజానికి ఆదర్శం!"

(సమగ్ర అభివృద్ధి, ఆధునిక వసతులు, విలువల బోధన)

ఈ కాలంలో విద్య అనేది పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థి బౌద్ధిక వికాసం, సామాజిక చైతన్యం, వ్యక్తిత్వ పుష్పితాన్ని కలిగించాల్సిన ఒక సమగ్ర ప్రక్రియగా మారింది. ఈ మార్గంలో నడుస్తూ విద్యను ఒక అభివృద్ధి సాధనంగా మలచిన అద్భుత విద్యా వేదికగా, శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఒక వినూత్న తరం నిర్మాణానికి పునాది వేస్తున్నాయి.

విజయాల శిఖరాన్ని అధిరోహించిన చైతన్య విద్యార్థుల

అన్నోజిగూడ, ఘట్కేసర్‌లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించి, రాష్ట్ర స్థాయిలో అసాధారణ ప్రతిభను చాటారు. జాస్మిత (585 మార్కులు), శ్రేయాస్ రెడ్డి (564 మార్కులు), సహస్ర రెడ్డి (557 మార్కులు) వంటి విద్యార్థుల ప్రదర్శన ఈ విజయం వెనుక ఉన్న క్రమశిక్షణ, మానవీయత, మరియు నైపుణ్య శ్రమకు నిదర్శనం.

చైతన్య విద్యా ప్రమాణాలు ఎందుకు ప్రత్యేకం?

1. నైపుణ్యవంతమైన బోధన

విషయ నిపుణులైన టీచర్లు విద్యార్థులకు క్లిష్టమైన పాఠాలను సులభంగా అర్థమయ్యేలా బోధిస్తున్నారు. కేవలం బోధనే కాక, వారి ఆలోచనా శక్తిని గూర్చి వివిధ దృక్కోణాల్లో తీర్చిదిద్దుతున్నారు.

2. ఆలోచనా వికాసానికి ప్రత్యేక దృష్టి

సమస్యలపై ఆలోచించి పరిష్కార మార్గాలను కనుగొనగల సామర్థ్యం పెంచేలా ప్రత్యేక శిక్షణలతో విద్యార్థుల్లో విజ్ఞానాన్ని కాక, వివేకాన్ని నింపుతున్నారు.

3. వ్యక్తిత్వ వికాసం

యోగా, క్రీడలు, సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సేవాభావం, ఒడిదుడుకుల్లో నిలబడే ధైర్యం పెంపొందిస్తున్నారు. ఇది విద్యను బోధించే దశనుంచి జీవన పాఠాల దిశగా తీసుకెళ్తుంది.

4. ఆధునిక వసతులు

స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, శాస్త్ర ప్రయోగశాలలు, డిజిటల్ లైబ్రరీలు ఇవన్నీ విద్యార్థుల జ్ఞానాన్ని గాడిలో పెట్టే సాధనాలుగా పనిచేస్తున్నాయి.

5. విలువల బోధన సామాజిక అవగాహన

చదువంటే మార్కుల కోసం మాత్రమే కాదని, మంచి మనిషిగా ఎదగడం కూడా విద్యలో భాగమేనన్న మానవతా విలువలను బోధించడంలో చైతన్య ముందంజలో ఉంది.

విజయాల వెనుక ఉన్న దృఢ సంకల్ప సంకల్ప యాజమాన్యం :

చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ విద్య, ఏజీఎం ఖాసిం సయ్యద్ అలీ, కోఆర్డినేటర్ రమేష్, డీన్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి తదితరులు ఈ విద్యా విజయ గాథకు శక్తిమంతమైన మార్గదర్శకులు.

తల్లిదండ్రుల భాగస్వామ్యం విజయానికి పునాది

ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ "చదువు గమ్యం కాదు, జీవన యానం. తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల అంకితభావం, పాఠశాల విధానాల సమన్వయంతోనే ఈ విజయం సాధ్యమైంది."శ్రీ చైతన్య అనేది కేవలం ఓ పాఠశాల కాదు అది విద్యార్థుల కలల కొలిమి, లక్ష్యాల చిగురితం, వ్యక్తిత్వ వికాసానికి ఒక మార్గదర్శిని. తెలంగాణ విద్యా రంగంలో ఇటువంటి సంస్థలు అందించాల్సిన మార్గం ఇతర పాఠశాలలకు స్ఫూర్తిదాయకం. ఈ విజయం ఒక విద్యా సంస్కృతికి నిదర్శనం.

# యాసంగి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

## ఎర్రమంజిల్ కాలనీ పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యాలయంనుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు, కలెక్టర్




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 30,నివాస్ న్యూస్ ప్రతినిధి:- యాసంగి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ఎర్రమంజిల్ కాలనీ పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యాలయంనుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్లకు మార్గదర్శనం చేస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరాల శాఖ రూపొందించిన విధి విధానాలను విస్తరిస్తున్న పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ ధాన్యం కొనుగోళ్లు సునిశితమైన అంశం, ఆయా జిల్లాల కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఎటువంటి అవాంతరాలు కలుగ కుండా చూసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రానున్న 15-20 రోజులు ధాన్యం కొనుగోళ్లు ఉధృతంగా ఉంటాయి, ఈ సమయంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. గోడౌన్ లు అందుబాటులో లేని చోట అందుబాటులో ఉన్న మిల్లులకు ధాన్యం తరలించాలి 54.89 లక్షల ఎకరాల్లో రబీ సాగు 137.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా 70.13 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు అందుబాటులో సరిపడా గన్నీ బ్యాగులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న ధాన్యం దిగుబడికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ధాన్యం కొనుగోళ్లకు రాష్ట్ర వ్యాప్తంగా 8,381 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేస్తామన్నారు. 2021-22 ను పోల్చి చూస్తే ఈ రబీ సీజన్ లో అదనంగా 1,772 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి సన్నాలకు సత్వరమే బోనస్ చెల్లింపులు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలో నగదు జమచేయాలని మంత్రి తెలిపారు. ఈ కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టరు గౌతం, అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, సివిల్ సప్లై అధికారి సుగుణబాయి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి చంద్రకళ, సిపిఓ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ నిలిపి వేయాలి

## ములుగు జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల భారీ శాంతి ర్యాలీ

## తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ద్వారా కేంద్రానికి ప్రజా సంఘాల వినతి






ములుగు నివాస్ న్యూస్ ఏప్రిల్ 30

గత 10 సంవత్సరాలుగా మధ్య భారతదేశంలోని ఆదివాసులపై దాడులు చేస్తూ నక్సలైట్ల అణచివేత పేరుతో ఆదివాసీ ప్రజలను అణచి వేస్తున్న కేంద్ర ప్రభుత్వం గత సంవత్సర కాలం నుండి ఆపరేషన్ కగార్ పేరుతో కొనసాగిస్తున్న మారణకాండను వెంటనే నిలిపివేయాలని ఆదివాసీ, దళిత, ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జరిగిన భారీ శాంతి ర్యాలీ చేసిన అనంతరం ప్రజా సంఘాల నాయకులు సోమ రామమూర్తి, జైసింగ్ రాథోడ్, సిద్ధబోయిన లక్ష్మీనారాయణ, సాయిని నరేందర్, పోరిక ఉదయ్ సింగ్ నాయక్, ముంజాల బిక్షపతి, వట్టం ఉపేందర్, బొట్ల బిక్షపతి లు తెలంగాణ పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన వినతి పత్రంలో ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులపై దాడుల పేరుతో మధ్య భారతదేశంలోని ఆదివాసీ చట్టాలను ఉల్లంఘించి వేలాది మంది అమాయక ఆదివాసీలను చంపేశారని, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆపరేషన్ కగార్ పేరుతో మార్చి 2026 వరకు మావోయిస్టులను అంతమొందిస్తామని ప్రకటించి ఆదివాసీలపై మారణహోమాన్ని కొనసాగించడం దుర్మార్గమని పేర్కొన్నారు. భారతదేశాన్ని ఇతర దేశాల నుండి రక్షించడానికి నియమించబడిన మిలటరీని స్వంత ప్రజలను చంపడానికి ఉపయోగించడం కేంద్ర ప్రభుత్వ హేయమైన చర్య అని అన్నారు. మధ్య భారతంలోని కేంద్ర బలగాలను వెంటనే వెనక్కి తీసుకొని మావోస్టులతో శాంతి చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చేయవలసిన శాంతి చర్చలకు రాష్ట్ర మంత్రి సీతక్క చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ములుగు జిల్లా కేంద్రం డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ నిండి ప్రారంభమైన శాంతి ర్యాలీకి ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఆదివాసులు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో కగార్ హటావో – బస్తర్ బచావో, ఆదివాసీ బచావో – కగార్ హటావో, శాంతి చర్చలు జరపాలి, ఆదివాసీలను కాపాడాలని, సహజ వనరులను కాపాడాలని, భారత్ లో శాంతిని నెలకొల్పాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజారపు భాస్కర్, పాయం అనిత, కొమరం సమంత, గంటమూరి భాగ్యలక్ష్మి, ఆలం కిషోర్, ధబ్బకట్ల శ్రీకాంత్, కొప్పుల రవి, లకావత్ కరుణాకర్, సమ్మయ్య రాథోడ్, శంకర్ నాయక్, పాలకుర్తి పాపయ్య, లచ్చు పటేల్, గట్ల రాజయ్య, సిద్ధబోయిన శ్రీకాంత్, పాలకుర్తి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# భరోసా ఇచ్చిన బహిరంగ సభ

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 30

'కేసీఆర్ ప్రసంగం చాలా బాగుంది'.. ఇది రజతోత్సవ సభ ముగిసిన వెంటనే ఏపీలోని కుప్పం నుంచి వెంకటేశ్వర్లు అనే మిత్రుడి నుంచి వచ్చిన మెసేజ్. 'కేసీఆర్ వంటి నాయకుడు మాకుంటే బాగుండు' అని ఆంధ్రా మిత్రులు అంటుంటారు. 'అనతికాలంలోనే కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టు సముదాయాన్ని కట్టడమైనా, యాదగిరి ఆలయాన్ని పునర్‌నిర్మించడమైనా, సచివాలయాన్ని గర్వకారణంగా తీర్చిదిద్దడమైనా అది కేసీఆర్‌కే సాధ్యం' అని ప్రశంసిస్తుంటారు. ఎన్నికల్లో వ్యతిరేక ఫలితాలు వచ్చినప్పుడు వారు ఆశ్చర్యపోయారు. ఏదో రాజకీయం కోసం విమర్శలు చేయడం పక్కనపెడితే కేసీఆర్ రెండు పర్యాయాల పాలనలో అనేక అద్భుతాలు సృష్టించారని, రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారని ఆయన ప్రత్యర్థులు కూడా వ్యక్తిగత సంభాషణల్లో అంగీకరిస్తారు. అందుకే కేసీఆర్ సభ లేదా ప్రెస్ కాన్ఫరెన్స్ ఉందంటే చాలు, తెలంగాణలోనే కాదు, ఆంధ్రలో కూడా అనేకమంది ఆసక్తిగా టీవీలో చూస్తుంటారు. ప్రపంచవ్యాప్తంగా ఏ నాయకుడిపై లేని ఆసక్తి కేసీఆర్‌పై ఉంటుంది. ఎల్కతుర్తి సభ కూడా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మళ్లీ ఉద్యమకాలాన్ని గుర్తుచేసింది. ఈ సభ జరగడానికి ముందు రెండు వారాల పాటు ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడానికి నేను తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాలలో తిరిగాను. ప్రతిచోటా కేసీఆర్ పట్ల జనం ఆశగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ తమను తప్పుడు వాగ్దానాలతో ఘోరంగా మోసం చేసిందని ప్రజలు వాపోతున్నారు. హామీలు అమలుచేయకపోవడం ఒక్కటే కాదు, గతంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను నిలిపివేయడం వారిని ఆగ్రహానికి గురిచేస్తున్నది. 'ఏం చేసింండ్రు, నిండా మోసం చేసింండ్రు. రుణమాఫీ కాకపాయె, రైతుబంధు కూడా ఇస్తలేరాయె' అని మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం ఆవుడ గ్రామానికి చెందిన రాజన్న అన్నడు. 'నేను మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చిన. కానీ, ఇప్పుడు కేసీఆర్ సభకు జనం తరలిపోతుంటే, సహాయం చేస్తున్న' అని ఒక గ్రామస్థుడు చెప్పిండు. మహబూబ్‌నగర్ కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామస్థుడు కురుమ మల్లన్న గొర్రెల కాపరి. గొల్ల కురుమలను తాత ముత్తాతల కాన్నుంచి ఎవడు పట్టించుకున్నడు. ఏ సర్కారు నుంచి ఏం అందలేదు. గొర్లిచ్చినా, చెర్ల చాపలు ఏసినా అది కేసీఆర్ చేసిందే. దేశంల ఎక్కడన్న గింత చేసింండ్రా' అని చెప్తూనే ఉన్నడు. 'కాంగ్రెస్ వచ్చినంక అన్ని బంద్ పెట్టె' అని ఆయన అన్నడు. ఆందోల్ నియోజకవర్గం డాకూర్ గ్రామంలో భూమక్క 'కల్యాణలక్ష్మి ఇస్తలేరు, తులం బంగారం ఎక్కడ. కేసీఆర్ సార్ ప్రతి ఒక్కటి పట్టించుకునేటోడు. మొదట్ల కల్యాణలక్ష్మి పెండ్లిపిల్లకు ఇద్దురు. దీంతో మొగడు పైసలు ఇయ్యాల్నని లొల్లి. అది తెలుసుకొని పేదోళ్లు ఆగం కావద్దని పైసలు పిల్ల తల్లి పేర మీద ఇచ్చుడు పెట్టిండు' అని వివరంగా చెప్పింది. జనాన్ని కదిలిస్తే చాలు, 'కేసీఆర్ పాలన ఎంతో మంచిగుండె' అంటున్నరు. జనాన్ని కేసీఆర్ సభకు పోతరా అని అడిగితే పిల్లలైతే పోతమని అన్నరు. కొందరు మాత్రం ఎండలకు ఆరోగ్యం బాగాలేదు బిడ్డా, కని సభ మంచిగ జరగాలని కోరుకుంటున్నమని చెప్పిన్రు. ఒకాయనైతే సార్ సల్లంగుండాలె అని రెండు చేతులు జోడించిండు. హైదరాబాద్ బస్తీల నుంచి కూడా జనం ఎల్కతుర్తి సభకు



భారీగా హాజరుకావడం గమనించవలసిన విషయం. గత ఎన్నికల్లో రాజధాని నగరం కేసీఆర్‌కు హారతి పట్టింది. ఇప్పటికీ ఇక్కడి ప్రజల్లో ఆ అభిమానం చెక్కు చెదరలేదు. బస్తీలలో జనాన్ని కదిలించి చూశాను. వారిలో తీవ్ర అసంతృప్తి, నైరాశ్యం కనిపిస్తున్నది. ఒక్కసారిగా నరకంలోకి జారిపడినట్టున్నదని ఒకింత విద్యావంతుడైన యువకుడు అన్నాడు. కేసీఆర్ పాలనలో ఒక్కనాడు కరెంటు కోత లేదు. కానీ, ఇప్పుడు కరెంటు లేదు. బస్తీ దవాఖానలు సరిగ్గా నడుస్తలేవని వారి బాధలు చెప్తున్నరు. కేసీఆర్ పాలనలో యువతలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ బాగా పెరిగింది. తెలంగాణ వచ్చింది, మన బతుకులు మారాయనుకున్నరు. కానీ, ఒక్కసారిగా పరిస్థితులు ఎ మారడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నరు. రియల్ ఎస్టేట్ కుప్పకూలడాన్ని చాలామంది ఉదాహరణగా చెప్తున్నారు. కేసీఆర్ పాలనలో రైతుల ఆత్మహత్యలు కూడా ఆగిపోయాయి కానీ, ఇప్పుడు, రియల్ ఎస్టేట్ వ్యాపారులూ ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఒక బస్తీలో పెద్దమనిషి అన్నడు. హైదరాబాద్ బస్తీల్లో, జిల్లాల్లోని గ్రామాల్లో తిరిగినప్పుడు జనం కేసీఆర్ మళ్లీ రంగంలోకి దిగి, బహిరంగ సభ పెట్టడం పట్ల సంతోషంగా ఉన్నరని తెలిసిపోయింది. నేను ఊహించినట్టుగానే, కేసీఆర్ సభకు ఎక్కువగా 20 నుంచి 40 ఏండ్ల మధ్య వయస్సు వారు వచ్చారు. ఇందులో కొందరు యువప్రాయంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నవారు. కాగా, అనేకమంది కౌమార దశ నుంచి కేసీఆర్ పాలన చూసినవారు. కేసీఆర్ పాలన వల్ల లబ్ధి పొందిన పేద కుటుంబాల నుంచి వచ్చినవారు. కేసీఆర్ నీళ్లిచ్చిండు, చెరువులు నింపిండు. వీళ్లకు నల్ల నీళ్ళు ఇయ్యడం కూడా చాతనైతలేదని ఒక పేద యువకుడు ఆగ్రహంగా అన్నడు. అందుకనే కేసీఆర్ ప్రసంగం మొదలుపెట్టగానే 'సీఎం సీఎం' అనే నినాదాలు మిన్నుముట్టాయి. కేసీఆర్ మాటలకు ఊగ్రూతలూగిందీ యువకులే. తెలంగాణ జెండా పట్టుకోవడానికి ఇప్పుడు యువకులే ముందుకొస్తుండటం ఆహ్వానించదగిన పరిణామం. కేసీఆర్ ప్రసంగం ప్రజలకు హత్తుకున్నది. తెలంగాణ తన కండ్ల ముందే తెర్లయిపోవడాన్ని చూసి కేసీఆర్ బాధపడటం ప్రజలకు కూడా ఆవేదన కలిగించింది. ఇంకో మూడేండ్లు భరిద్దామని, తర్వాత మనదే అధికారమని కేసీఆర్ చెప్పడంతో ప్రజలకు ఊరట లభించింది. ఆవేదనతో ఉన్న జనానికి కేసీఆర్ మాటలు ధైర్యాన్నిచ్చాయి. ఆ ధైర్యాన్నివ్వడమే నాయకుడి లక్షణం.

# ఆలస్యంగా 10వ తరగతి పరీక్షల ఫలితాలు విడుదల

## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో బాలికలదే పై చేయి

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 30

తెలంగాణలో 10వ తరగతి పరీక్ష ఫలితాలు బుధవారం మధ్యాహ్నం 2:15 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,విడుదల చేశారు. రవీంద్ర భారతి లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ ఫలితాలను ఆయన రిలీజ్ చేశారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్ర వ్యాప్తంగా 98.2 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. రెసిడెన్షియల్ స్కూళ్లలో 98.7 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈసారి అనూహ్యంగా ప్రైవేటు స్కూళ్ల కంటే ప్రభుత్వ రెసిడెన్షియ ల్ స్కూళ్లలో అత్యధిక ఉత్తీర్ణ శాతం నమోదు కావడం విశేషం. బాలురు 91.32 శాతం, బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణుల య్యారు. కాగా, పదో తరగతి పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభమై ఏప్రిల్ 4న ముగిశాయి. దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ మేరకు విద్యార్థులు తమ ఫలితాలను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ https:// results.bsetelangana.org ýñ<'https:// ]ÈýÙ¼à .bse.telangana.gov.in లో చెక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఇప్పటి వరకు పదో తరగతిలో సబ్జెక్టుల వారీగా గ్రేడ్లతో పాటు సీజీపీఏ ఇచ్చేవారు.



కానీ, ఇకనుంచి సబ్జెక్టుల వారీగా మార్కు లు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. అదేవిధంగా మార్కుల మెమోలపై కూడా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్లను ముద్రించనున్నారు.

# మంత్రి కారులో ఎం ఎల్ ఏ కొట్టిన ఎంపీ జిల్లా కాంగ్రెస్ నేతల కుమ్ములాట

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 30

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కారులో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని కొట్టిన ఎంపీ మల్లు రవి తిరిగి ఎంపీ మీద దాడి చేసిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి. గద్వాల కాంగ్రెస్ నాయకురాలు సరిత తిరుపతయ్యను స్టేజి మీదకు రాకుండా ప్రభుత్వ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా అడ్డుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఇప్పటికే పలుసార్లు ప్రోటోకాల్ రగడగా సర్ది చెప్పాలని చూసిన మంత్రి జూపల్లి ఇటీవల భూభారతి రైతు అవగాహన సదస్సులో గొడవ కాగా మంత్రి పొంగులేటి కార్లు గన్ మాన్ లను దించేసి ఎంపీ మల్లురవి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి లతో మెల్లగా ఓడిపోయిన సరిత తిరుపతయ్యను ఎలా ఎంకరేజ్ చేస్తారంటూ వాదనకు దిగిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కోపంతో ఊగిపోయిన మండల కృష్ణమోహన్ రెడ్డి చంప మీద కొట్టిన మల్లు రవి. తానేం తక్కువ తినలేదు అంటూ ఎంపీ మీద దాడి చేసిన ఎమ్మెల్యే బండ్ల ఊహంచి ఊహించని పరిణామంతో షాక్ అయినా మంత్రి పొంగులేటి కారులో ముందు కూర్చోగా మౌనంగా ఉండిపోయాడు కానీ ఆపే ప్రయత్నం చేయాలి



# హైదరాబాద్ సిటీలో భారీగా ఇన్స్పెక్టర్ల బదిలీలు.

హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 30147 మంది ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ సిపి ఆదేశాలు చాలా పోలీస్ స్టేషనులకు కొత్త ఇన్స్పెక్టర్లను నియమించిన సిపి ఆనంద్. 42 పోలీస్ స్టేషన్లకు కొత్త ఇన్స్పెక్టర్ల నియామకం.. చాలా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ల బదిలీ.. కొత్తవారు నియామకం.

# డిక్కీ బలిసిన కోడి చికెన్ షాప్ ముందు తొడ కొట్టిందట

## పాకిస్తాన్- భారత్ తో ఎందుకు యుద్ధం కోరుకుంటుంది వాళ్లకున్న బలమేంటి? బలగాలేంటి?

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 30

పహల్గామ్ ఉగ్రవాద దాడి భారత్‌లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి పాకిస్తాన్ ఇలాంటి కుట్రలు చేస్తూనే ఉందని.. ఈసారి గట్టిగా బుద్ధి చెప్పాలని భారతీయులు ముక్తకంఠం తో నినదిస్తున్నారు. పహల్గాం టెర్రర్ ఎటాక్ తర్వాత భారత్ తీవ్రంగా స్పందించింది. సింధూ జల ఒప్పందాన్ని రద్దు చేసు కుంది. పాకిస్తాన్ పౌరులకు వీసా లు నిషేధించింది. దౌత్య సంబంధాలను తెంచు కుంది. అయితే ఇవేవీ భారతీయులకు సంతృప్తిని ఇవ్వట్లేదు. పాకిస్తాన్ సైన్యం సరిహద్దు ల్లో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించ డం, యుద్ధ విమానాలను సరిహద్దు లకు తరలించడం వంటి చర్యలు భారతీయుల్లో మరింత ఆగ్రహాన్ని తెప్పి స్తున్నాయి. పాకిస్తాన్ దశాబ్దాలుగా కాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందనే విషయం అందరికీ తెలుసు. కానీ తమకేమీ తెలియనట్లు బుకాయిస్తుంటుంది. భారత్ ఆధారాలతో సహా పాక్ పాత్రను బయటపెట్టి నా నంగనాచి కబుర్లు చెప్తుంటుంది. 2001లో భారత పార్లమెంట్‌పై దాడి, 2008లో ముంబై ఉగ్రవాద దాడి, 2019లో పుల్వామా దాడి వంటి ఘటనల్లో తమ ప్రమేయాన్ని మొదట పాకిస్తాన్ ఒప్పుకోలేదు. అయితే భారత్ స్పష్టమైన ఆదారాలను అంతర్జాతీయ సమాజం ముందుంచింది. దీంతో పాక్ దిగిరాక తప్పలేదు. ఇప్పుడు కూడా అంతర్జా తీయ సమాజంలో పాకిస్తాన్‌ను ఒంటరిని చేసేందుకు భారత్ ప్రయత్నిస్తోంది, ఐక్యరాష్ట్ర సమితి భద్రతా మండలికి ఆధారాలను సమర్పించడం ద్వారా పాకిస్తాన్‌ను దోషిగా నిలబెట్టేందుకు చర్యలు చేపట్టింది. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ బలహీనంగా ఉ ండ టం, అంతర్గత రాజకీయ అస్థిరత, బలూచిస్తాన్‌లో వేర్పాటువాద ఉద్యమాలు ఆ దేశాన్ని సవాళ్లలో ముంచెత్తుతున్నాయి. ఈ పరిస్థితుల్లో భారత్ సైనిక, ఆర్థిక, దౌత్య మార్గాల ద్వారా పాకిస్తాన్‌పై ఒత్తిడి పెంచుతోంది. అయితే పాకిస్తాన్ ను దెబ్బకొట్టేం దుకు ఇదే సరైన సమయ మనే వాళ్ల సంఖ్య పెరుగు తోంది. భారత్ పాకిస్తాన్ మధ్య ప్రస్తుతం యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి. రెండు దేశాలూ సైన్యాన్ని అప్రమ త్తం చేశాయి. ఏ క్షణంలో ఏం జరిగినా ఎదుర్కొనేందు కు సన్నద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో గతంలో రెండు దేశాల మధ్య ఎప్పుడెప్పు డు యుద్ధాలు జరిగాయో ఓసారి చూద్దాం. భారత్-పాకిస్తాన్ మధ్య 1947 నుంచి నాలుగు ప్రధాన యుద్ధాలు జరిగా యి. ఇక చిన్నాచితకా ఘర్షణలు నిత్యం చోటు చేసుకుంటూనే ఉంటాయి. అయితే మొదటిసారి 1947లో భారత్ - పాక్ మధ్య యుద్ధం జరిగింది. దీన్ని మొదటి కాశ్మీర్ యుద్ధం అని కూడా పిలుస్తారు. ఇది దాదాపు ఏడాది పాటు జరిగింది. 1947లో బ్రిటిష్ ఇండియా విభజన తర్వాత, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం భారత్‌లో విలీనం కావాలని నిర్ణయిం చింది. దీనిని వ్యతిరేకిస్తూ, పాకిస్తాన్ మద్దతున్న గిరిజన దళాలు కాశ్మీర్‌లోకి చొచ్చుకొని వచ్చాయి, దీంతో యుద్ధం మొదలైంది. భారత సైన్యం గిరిజన దళాలను వెనక్కి తరిమి కొట్టింది. కానీ యుద్ధం ముగిసే సమయానికి కాశ్మీర్‌లో మూడో వంతు భాగం పాకిస్తాన్ నియంత్ర ణలోకి వెళ్లిపోయింది. దీన్నే మనం ఇప్పుడు పాకిస్తాన్ ఆక్యుపైడ్ కాశ్మీర్ పి ఓ కేఅని పిలుస్తున్నాం. ఐక్య రాష్ట్ర సమితి జోక్యంతో కాల్పుల విరమణ జరిగింది. నియంత్రణ రేఖ - ఏర్పాటైంది. ఈ యుద్ధంలో భారత్‌కు వ్యూహాత్మక విజయం లభించినప్పటికీ, కాశ్మీర్ వివాదం పరిష్కారం కాలేదు. మొదటి కాశ్మీర్ యుద్ధంలో పూర్తి స్థాయి ఫలితం రాలేదు. దీంతో కాశ్మీర్ నిత్యం రావణకాష్టంలా రగులుతూనే ఉంది. కశ్మీర్ కోసం 1965లో మరోసారి యుద్ధం జరిగింది. భారత్ - పాకిస్తాన్




మధ్య రెండో యుద్ధం 1965లో జరిగింది. దీన్ని రెండో కాశ్మీర్ యుద్ధం అని పిలుస్తారు. కాశ్మీర్‌లో తిరుగుబాటును రెచ్చగొట్టేం దుకు "ఆపరేషన్ జిబ్రాల్టర్" ప్రారంభించింది పాకిస్తాన్. గిరిజన దళాలను కాశ్మీర్‌లోకి పంపింది. వీటిని భారత్ గట్టిగా తిప్పికొట్టడంతో యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో రెండు దేశాలు భారీగా నష్టపోయాయి. పాకిస్తాన్ భూభాగంలోకి భారత్ చొచ్చుకెళ్లి కీలకమైన ప్రాంతాలను స్వాధీనం చేసుకుంది. అయితే అప్ప టి సోవియట్ యూనియన్ మధ్యవర్తిత్వంతో తాష్కెంట్ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం రెండు దేశాలు తమ స్వాధీనంలోని భూభాగాలను తిరిగి ఇచ్చాయి. ఈ యుద్ధంలో సైనిక పరంగా భారత్ పైచేయి సాధించింది. ఇక భారత్ - పాకిస్తాన్ మధ్య మూడో యుద్ధం 1971లో జరిగింది. ఈ యుద్ధం మూలంగానే బంగ్లాదేశ్ కు స్వాతంత్రం వచ్చింది. కానీ ఇప్పుడు బంగ్లాదేశ్.. మనపైనే కాలు దువ్వుతోంది. 1971లో జరిగిన ఇండో-పాకిస్తాన్ యుద్ధాన్ని బంగ్లాదేశ్ స్వాతంత్ర్య యుద్ధంగా పిలుస్తారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రస్తుత బంగ్లాదేశ్ తూర్పు పాకిస్తాన్ గా ఏర్పడింది. అయితే దీనిపై అధికారం ప్రస్తుత పాకిస్తాన్ గా పిలవబడే పశ్చిమ పాకిస్తాన్ చేతిలో ఉండేది. అయితే తూర్పు పాకిస్తాన్ అంటే బంగ్లాదేశ్ తమకు స్వాతంత్రం కావాలని పోరాడింది. దీన్ని అణచివేసేందుకు పాకిస్తాన్ సైన్యం బంగ్లాదేశ్ లో మార ణహెూమం సృష్టించింది. దీంతో బంగ్లాదేశ్ విముక్తికి భారత్ మద్దతుగా నిలిచింది. దీంతో యుద్ధం మొదలైంది. అతి తక్కువ సమయంలోనే తూర్పు పాకిస్తాన్‌ను భారత్ స్వాధీనం చేసుకుంది. 93వేల మంది పాకిస్తాన్ సైనికులు లొంగిపోయారు. బంగ్లాదేశ్ కు స్వాతంత్రం రావడానికి ఈ యుద్ధమే కారణం. ఈ యుద్ధంలో భారత్ తిరుగులేని పైచేయి సాధించింది. కానీ ఇప్పుడు బంగ్లాదేశ్, భారత్ మధ్య సంబంధాలు బెడిసి కొట్టాయి.

# కష్టపడే తత్వాన్ని గుర్తించి సహకరించాం

నివాస్ న్యూస్ ప్రతినిధి

పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లాలోని పిల్లలో కష్టపడే తత్వాన్ని గుర్తించామని, తద్వారా వారికి మంచి సహకారం అందించడంతో మంచి ఫలితాలు సాధించామని కలెక్టర్ పి.అరుణ్‌బాబు చెప్పారు. 2024-25 విద్యా సంవత్సరంలో 580 పైగా మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 92 మంది విద్యార్థుల అభినందన సభ విద్యాశాఖ ఆధ్వర్యంలో నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాలులో మంగళవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి ఉత్తీర్ణత శాతం 95 శాతం కాగా బొల్లాపల్లి, మాచవరం, వెల్దుర్తి మండలాలు వెనుకంజలో ఉన్నాయన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రారంభంలోనే స్టడీ మెటీరియల్ అందజేస్తామన్నారు. 18వ స్థానం నుండి 11వ స్థానానికి రావడం వెనుక అధ్యాపకుల కృషి ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తు అంతా ఆడపిల్లలదేనని చెప్పారు. ప్రభుత్వ చీఫ్‌విప్ జీవి ఆంజనేయులు మాట్లాడుతూ పల్నాడు జిల్లా విద్యార్థినికి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ రావడం అభినననీయమన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు ఆటలు, సామాజిక విలువలు తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన మొదటి 3 స్థానాల్లో నిలచిన వారికి శివశక్తి ఫౌండేషన్ తరపున నగదు బహుమతి అందజేశారు. ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు రూ.25 వేలు, తృతీయ స్థానం సాధించిన విద్యార్థికి రూ.15 చొప్పున అందించారు. గ్రూప్-1, సివిల్స్‌కు సమాయత్తం అవుతున్న పేద విద్యార్థులకు, జిల్లాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విద్య ఎవరు దోచుకునే వస్తువు



కాదన్నారు. 580 మార్కులు వచ్చిన విద్యార్థులకు తమ విద్యా సంస్థలో ఉచిత విద్యను అందిస్తామన్నారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. మొదటి స్థానం సాధించిన పావని చంద్రిక, ద్వితీయ స్థాన సాధించిన షేక్ సమీరాలకు చెరో రూ.లక్ష, తృతీయ స్థానం సాధించిన ప్రత్తిపాటి ఆమూల్యకు రూ.50 వేల నగదు అందజేశారు. త్వరలో 85 శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రతి స్కూల్ అధ్యాపకులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. అనంతరం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడారు. డిఇఒ ఎల్.చంద్రకళ, ఎఇఒలు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

# రూ.6.60 లక్షల కోట్లతో రుణప్రణాళిక

నివాస్ న్యూస్ ప్రతినిధి అమరావతి బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థికసంవత్సరానికి రూ.6.60 లక్షల కోట్లతో వార్షిక రుణ ప్రణాళికలను విడుదల చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన మంగళవారం 231వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గత ఏడాది (2024-25)తో పోలిస్తే 22శాతం అదనంగా రుణప్రణాళికను విడుదల చేశారు. గత ఏడాది వార్షిక రుణ ప్రణాళిక రూ.5.40 లక్షల కోట్లు ఉండగా ఈ ఏడాది రూ.6.60 లక్షల కోట్లకు లక్ష్యాన్ని పెంచారు. ఇందులో వ్యవసాయానికి రూ.3.06 లక్షల కోట్లు, ఎంఎస్ఎంఇ రంగానికి రూ.1.28 లక్షల కోట్లు మొత్తంగా ప్రాధాన్యతా రంగానికి రూ.4.58 లక్షల కోట్లు కేటాయించారు. ప్రాధాన్యేతర రంగానికి రూ.2.02 లక్షల కోట్లు నిర్దేశించారు. గతేడాది లక్ష్యానికి మించి రూ.6,83,672 కోట్ల రుణాలు మంజూరు చేశారు. లక్ష్యంలో ఇది 127 శాతం వృద్ధి. గత ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి రూ.2.64 లక్షల కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా రూ.3.07 లక్షల కోట్లు కేటాయించి 116 శాతం వృద్ధి సాధించారు. ఇందులో ఖరీఫ్‌లో రూ.1,69,797 కోట్లు, రబీలో రూ.1,37,291 కోట్లు రుణాలు ఇచ్చారు. ఎంఎస్ఎంఇ రంగానికి గత సంవత్సరం రూ.85 వేల కోట్లు ఇవ్వాలని నిర్దేశించుకోగా రూ.95,620 కోట్లు ఇచ్చారు. వాటిల్లోనూ మైక్రో ఎంటర్‌ప్రైజెస్‌కు రూ.49,522 కోట్లు, స్మాల్ ఇండిస్ట్రీస్‌కు రూ.27,632 కోట్లు, మీడియం ఎంటర్‌ప్రైజెస్‌కు రూ.18,138 కోట్లు ఇచ్చినట్లు బ్యాంకర్లు తెలిపారు. అనంతర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రుణ ప్రణాళిక అమలులో వృద్ధి రేటు పడిపోతోందని అన్నారు. 2023-24లో 138 శాతంగా వృద్ధి ప్రణాళిక ఉంటే 2024-25లో 127 శాతానికి తగ్గిందని చెప్పారు. అనంతరం సిఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఏ రంగం పురోగతి సాధించాలన్నా బ్యాంకుల మద్దతు తప్పనిసరని అన్నారు. వివిధ రంగాల్లో




భారీ ప్రాజెక్టులు వస్తున్నాయని, వాటికి అవసరమైన ఆర్థిక మద్దతు ఇవ్వాలని సూచించారు. ఇంటికో ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలోనూ ఎంఎస్ఎంఇలు, రతన్‌టాటా ఇన్నోవేషన్‌హబ్‌లు ఏర్పాటు చేసున్నట్లు పేర్కొన్నారు. 2029 నాటికల్లా పేదరికం నిర్మూలించేందుకు పి4 అమలు చేస్తున్నామని చెప్పారు. విశాఖ ఆర్థికాభివృద్ధిలో అనూహ్యంగా పురోగతి సాధిస్తోందని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. అమరావతిని భవిష్యత్ అవసరాల వేదికగా చేస్తున్నామని చెప్పారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాయని వివరించారు. పెట్రో కారిడార్‌పై బ్యాంకర్లు దృష్టి పెట్టాలని సూచించారు. మత్స్యకారులకు నేరుగా రుణాలు ఇవ్వాలని కోరారు. సముద్ర ఆర్థిక వ్యవస్థలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే డ్వాక్రా మహిళలు, కౌలు రైతులు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల ఎదుగుదలకు ప్రత్యేకంగా ఏమి చేయాలో ఆలోచించాలని సిఎం సూచించారు.

# వెంకటాపురం జడ్ పి ఎస్ ఎస్ విద్యార్థుల ఘన విజయం

## రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల గొప్పతనానికి నిదర్శనం!







నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ ఏప్రిల్ 30

ములుగు జిల్లా నూగురు వెంకటాపురం మండల కేంద్రంలో గల (జెడ్ పి ఎస్ ఎస్)

పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ విజయాన్ని సాధించింది. మొత్తం 109 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, వారిలో 108 మంది ఉత్తీర్ణత సాధించడం గర్వకారణం. తెలుగు మీడియం విభాగంలో 36 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, అందరూ ఉత్తీర్ణత సాధించి 100 శాతం విజయాన్ని సాధించారు. అదే విధంగా, ఇంగ్లీషు మీడియం విభాగంలో 73 మంది విద్యార్థుల్లో 72 మంది ఉత్తీర్ణత సాధించి 99 శాతం విజయాన్ని నమోదు చేశారు.

టాపర్స్ వివరాలు:

1. గుడిమెట్ల లిఖిత (570/600) – అత్యుత్తమ మార్కులతో తొలి స్థానం.
2. చిన్నపురెడ్డి లక్ష్మీ ప్రసన్న (569/600) - రెండవ స్థానం.
3. ఎస్. శ్రీజల్ (569/600) - సమాన మార్కులతో మూడవ స్థానం.
4. టి. రోహిత్ (553/600) - నాలుగవ స్థానం.

మొత్తంగా పాఠశాల విజయ శాతం: 99%

ఆలుబాకా: జెడ్.పి.ఎస్ ఎస్

పాఠశాల నుండి తెలుగు మీడియం నందు 22/21 కి ఇంగ్లీష్ మీడియం 10 మంది విద్యార్థులు ఉత్తీర్ణత అయినారు

ఏ హెచ్ ఎస్: లక్ష్మీ నగరం 39/39 ఉత్తీర్ణత

చిరుతపల్లి 1 నుండి 39/38 ఉత్తీర్ణత


ఏ హెచ్ ఎస్ చిరుతపల్ల2 11/11 ఉత్తీర్ణత

కే జి బి వి వెంకటాపురం పాఠశాల నుండి: 32/32 ఉత్తీర్ణత అయి ఊన్నారుభారతి స్కూల్ నుండి 15/15 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై ఉన్నారు. మండలంలో మొత్తం మండలంలో: 275 విద్యార్థులకు గాను 272 విద్యార్థులు ఉత్తీర్ణత కనబడచారు. ఈ అద్భుతమైన ఫలితాలు ప్రభుత్వం నడిపిస్తున్న పాఠశాలల్లో విద్యా నాణ్యత ఎంత ఉన్నతంగా ఉన్నదో సూచిస్తున్నాయి. పల్లె ప్రాంతంలో ఉన్నా, పట్టణ స్థాయిని మించి విద్యార్థుల ప్రతిభ ప్రతిష్ఠను నిలబెట్టింది. ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం, మరియు విద్యార్థుల నిబద్ధత ఈ ఘన విజయం వెనుక ఉన్న అసలైన శక్తులు. ఈ ఫలితాలు ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ పాఠశాలలకంటే ఏమాత్రం తక్కువ కావని నిరూపిస్తున్నాయి. చదువు విషయంలో సమాన అవకాశాలు కల్పిస్తే పల్లె పిల్లలూ ప్రపంచాన్ని ఊపేస్తారని ఈ విజయంతో మరోసారి రుజువైంది.

వెంకటాపురం జడ్ పి ఎస్ ఎస్ విద్యార్థుల ఘన విజయం
రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల గొప్పతనానికి నిదర్శనం!

నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ ఏప్రిల్ 30

ములుగు జిల్లా నూగురు వెంకటాపురం మండల కేంద్రంలో గల (జెడ్ పి ఎస్ ఎస్) పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ విజయాన్ని సాధించింది. మొత్తం 109 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, వారిలో 108 మంది ఉత్తీర్ణత సాధించడం గర్వకారణం. తెలుగు మీడియం విభాగంలో 36 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, అందరూ ఉత్తీర్ణత సాధించి 100 శాతం విజయాన్ని సాధించారు. అదే విధంగా, ఇంగ్లీషు మీడియం విభాగంలో 73 మంది విద్యార్థుల్లో 72 మంది ఉత్తీర్ణత సాధించి 99 శాతం విజయాన్ని నమోదు చేశారు.



టాపర్స్ వివరాలు:

1. గుడిమెట్ల లిఖిత (570/600) – అత్యుత్తమ మార్కులతో తొలి స్థానం.
2. చిన్నపురెడ్డి లక్ష్మీ ప్రసన్న (569/600)- రెండవ స్థానం.
3. ఎస్. శ్రీజల్ (569/600) - సమాన మార్కులతో మూడవ స్థానం.
4. టి. రోహిత్ (553/600) - నాలుగవ స్థానం.

మొత్తంగా పాఠశాల విజయ శాతం: 99%

ఆలుబాకా: జెడ్.పి.ఎస్ ఎస్

పాఠశాల నుండి తెలుగు మీడియం నందు 22/21 కి ఇంగ్లీష్ మీడియం 10 మంది విద్యార్థులు ఉత్తీర్ణత అయినారు

ఏ హెచ్ ఎస్: లక్ష్మీ నగరం 39/39 ఉత్తీర్ణత

చిరుతపల్లి 1 నుండి 39/38 ఉత్తీర్ణత

ఏ హెచ్ ఎస్ చిరుతపల్ల2 11/11 ఉత్తీర్ణత

కే జి బి వి వెంకటాపురం పాఠశాల నుండి: 32/32 ఉత్తీర్ణత అయి ఊన్నారు

భారతి స్కూల్ నుండి 15/15 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై ఉన్నారు. మండలంలో మొత్తం మండలంలో: 275 విద్యార్థులకు గాను 272 విద్యార్థులు ఉత్తీర్ణత కనబడచారు. ఈ అద్భుతమైన ఫలితాలు ప్రభుత్వం నడిపిస్తున్న పాఠశాలల్లో విద్యా నాణ్యత ఎంత ఉన్నతంగా ఉన్నదో సూచిస్తున్నాయి. పల్లె ప్రాంతంలో ఉన్నా, పట్టణ స్థాయిని మించి విద్యార్థుల ప్రతిభ ప్రతిష్ఠను నిలబెట్టింది. ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం, మరియు విద్యార్థుల నిబద్ధత ఈ ఘన విజయం వెనుక ఉన్న అసలైన శక్తులు. ఈ ఫలితాలు ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ పాఠశాలలకంటే ఏమాత్రం తక్కువ కావని నిరూపిస్తున్నాయి. చదువు విషయంలో సమాన అవకాశాలు కల్పిస్తే పల్లె పిల్లలూ ప్రపంచాన్ని ఊపేస్తారని ఈ విజయంతో మరోసారి రుజువైంది.

# డిసిసిబి చైర్మన్గా ఎంపికైన కోనతారావుకి హృదయపూర్వక శుభాకాంక్షలు

## కార్పొరేటర్ జనసేన పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దల్లి గోవిందరెడ్డి

గాజువాక, నివాస్ న్యూస్ ఏప్రిల్ 30 రాష్ట్ర ప్రభుత్వం నియమించిన డి సి సి బి నూతన చైర్మన్ జాబితాలో గాజువాక చెందిన జనసేన నేత కోనతాతారావు సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు 64 వ వార్డు కార్పొరేటర్ జనసేన పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దల్లి గోవిందరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి దుస్సాలువాతో సత్కరించి కోన తాతారావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా దల్లి గోవిందరెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి జన సైనికులకు అండదండలుగా ఉంటూ పార్టీ అధిష్టానంలోను కార్యకర్తలు,



ప్రజల్లోనూ సుస్థిర స్థానం సంపాదించారని వాటికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం గుర్తించి బాధ్యతాయుతమైన చైర్మన్ పదవి అప్పజెప్పడం పట్ల జన సైనికులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకు సుమిచిత స్థానం కల్పించి జనసేన పార్టీ బలోపేతానికి రథసారదులుగా తయారు చేయాలని కోరారు.

# ఉగ్ర డాడీ లో మరణించిన వారికి ఆత్మ శాంతి చేకూరాలి - పొన్నూరు జన సైనికులు





నివాస్ న్యూస్ ప్రతినిధిపొన్నూరు: జమ్ముకాశ్మీర్ ఉగ్రవాదులు దాడిలో ప్రాణాలు కోల్పోయిన జనసైనికుడు నెల్లూరు వాసి సోమిశెట్టి మధుసూదన్ రావుకి మరియు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 28 మంది భారతీయులు ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వీవర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ జనసేన చలివేంద్రం వద్ద రోడ్డు ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఉగ్రవాదం నశించాలి,భారత్ మాతాకీ జై, ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతయ హిందువులకు జోహార్లు అంటూ ప్రజలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి దేశంశెట్టి సూర్య, పొన్నూరు పట్టణనాయకులు ఆకుల గోపి,గడ్డమూరి చందు,సింగంశెట్టి శంకర్, యలవర్తి వెంకటేశ్వరరావు, వెన్ను రామారావు, మరియు ఇతర నాయకులు జన సైనికులు ప్రజలు పాల్గొన్నారు.

# సంయుక్త కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసిన అళహరి రామకృష్ణ

కావలి.నివాస్ న్యూస్ ప్రతినిధి కావలి పట్టణం కచ్చేరి మిట్ట నివాసులు అళహరి రామకృష్ణ వారి అమ్మ అళహరి రంగనాయకమ్మ వర్ధంతి సందర్భంగా కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు మరియు కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న మహిళలు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ సభ్యులు విశ్రాంత లెక్చరర్ ఎం వి ఎన్ ప్రసాద రావు కుట్టు శిక్షణా ట్రైనర్ ఆయేషా, ట్యూషన్ టీచర్లు పాల్గొని భోజనం వితరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎం వి ఎన్ ప్రసాద రావు మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు, టైలరింగ్ నేర్చుకుంటున్న



మహిళలకు భోజనం ఏర్పాటు చేసిన అళహరి రామకృష్ణకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.అలాగే వారి తల్లి కీ శే అళహరి రంగనాయకమ్మ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు. విద్యార్థులందరూ బాగా చదువుకోవాలని తెలిపారు. గత 5 సంవత్సరాల క్రితం నుంచి అళహరి రామకృష్ణ చేస్తున్న సేవలను అభినందించారు. తల్లిదండ్రుల మీద వారు చూపిస్తున్న ప్రేమకు, వారి పట్ల వారికి ఉన్న గౌరవాన్ని చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

# 3వ రోజుకు చేరిన కమ్యూనిటీ హెల్త్ ఉద్యోగుల సమ్మె

చిత్తూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిటీ హెల్త్ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారానికి 3 వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు మద్దతుగా ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి గంగా, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు లు మాట్లాడుతూ బీఎస్సీ నర్సింగ్ నుండి పీహెచ్ డి వరకు ఉన్నత విద్య చదివినప్పటికీ ఉద్యోగానికి భద్రత లేకపోవడం దారుణం అన్నారు. ఒక నిర్దిష్టమైన పని లేకుండా రకరకాల పనులు చేస్తూ పని భారం పెంచారని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్‌డబ్ల్యూ ఉద్యోగులతో సమానంగా వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. పిహెచ్‌సి లో ఓపి దగ్గర నుంచి అన్ని రకాల పనులు చేస్తూ గర్భిణీలకు టిబి రోగులకు అన్ని రకాల వైద్య సలహాలు, సౌకర్యాలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని, ఇలాంటి వారి కష్టాన్ని గుర్తించి ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వైద్య రంగంలో ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలని నిరంతరం పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కూడా తీసివేయడం ఏమిటని ప్రశ్నించారు. గర్భిణీలు టీబి రోగులు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఎవరూ కూడా బాధపడకుండా వారికి సౌకర్యాలు అందించాలని



అనుకుంటే వెంటనే కమ్యూనిటీ హెల్త్ ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేసి వారి సమ్మెను విరమింప చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రోజురోజుకి అన్ని ప్రజాసంఘాలు వారి న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మద్దతుగా ఉంటామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో డిగ్రీ విద్యార్థిని మృతి

మక్కువ (మన్యం) నివాస్ న్యూస్ ప్రతినిధి రోడ్డు ప్రమాదంలో డిగ్రీ విద్యార్థిని మృతి చెందిన ఘటన బుధవారం మధ్యాహ్నం మన్యం జిల్లాలోని మక్కువలో జరిగింది. మక్కువ పోలీస్ స్టేషన్ హెచ్ సి శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ప్రకారం %ౌ% మక్కువ మండలంలోని తూరుమామిడి గ్రామ సమీపంలో ఉన్న రోడ్డు పై స్కూటీని ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటర్ పై వెనుక భాగాన కూర్చుని వస్తున్న కురసాని నూకమ్మ అలియాస్ ఉమ ట్రాక్టర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. నూకమ్మ బొబ్బిలి ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ చదువుతోంది. ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నట్లు హెడ్




కానిస్టేబుల్ శ్రీనివాసరావు తెలిపారు. మృతదేహాన్ని సాలూరు సిహెచ్సికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మఅతురాలు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల వెల్లడించారు. విద్యార్థిని మృతితో కుటుంబం ఒక్కసారిగా విషాదంలో మునిగింది. అలాగే తూరుమామిడి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి మఅతురాలు కుటుంబానికి సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సినీఫక్కీలో గంటలో భారీ చోరీ

చీరాల (బాపట్ల) : నివాస్ న్యూస్ ప్రతినిధి చీరాల పట్టణంలో భారీ చోరీ జరిగింది. ఈ ఘటన మంగళవారం అర్ధ రాత్రి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పువ్వాడవారి వీధిలో చోటు చేసుకుంది. అందిన వివరాల మేరకు పట్టణంలోనే అసోసియేషన్ బిల్డింగ్ సమీపంలో పువ్వాడ వారి వీధిలో నివాసం ఉంటున్న ఓ కళాశాల కరస్పాండెంట్ మువ్వల ప్రసాద్ రావు దంపతులు ఉడ్ నగర్ లోని రమేష్ హాస్పటల్ కు అనారోగ్య నిమిత్తం వెళ్ళి వచ్చేలోపు దుండగులు ఇంట్లోని వెనుక డోర్ నుంచి వచి దొంగతనానికి పాల్పడ్డారు. అయితే ఇంటి కాబోర్డ్స్ లో దాచిన సుమారు 117 సవర్లు బంగారు ఆభరణాలు, రూ.1,60 లక్షల నగదును అపహరించుకుపోయారు.

# హీరోయిన్ చెల్లి.. మళ్లీ హీటెక్కించిందిగా.



నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. బాలీవుడ్ ముద్దుగుమ్మ ఐషా శర్మ తన గ్లామర్ డోస్‌తో మళ్లీ ట్రెండ్‌లోకి వచ్చేసింది. నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. మోడలింగ్ రంగం నుంచి వచ్చిన ఆమె, తన గ్లామర్ లుక్‌తో సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్‌లో 'సత్యమేవ జయతే' చిత్రంతో హీరోయిన్‌గా మారిన ఐషా,

# హర్రర్ కనకరాజు కోసం జాంబీ ఐటెం...!


కొరియన్ కనకరాజు సినిమాలో వరుణ్ తేజ్‌కి జోడీగా రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆమె షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం అందుతోంది. వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న హర్రర్ కామెడీ మూవీ 'కొరియన్ కనకరాజు'. ఈ సినిమాను ఇటీవల ప్రారంభించారు. కొన్ని రోజుల క్రితం సినిమా షూటింగ్ ప్రారంభంకు సంబంధించిన వీడియోను విడుదల చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. అనౌన్స్మెంట్ వీడియోతోనే సోషల్ మీడియాలో సినిమా గురించి పాజిటివ్ బజ్ కలిగేలా మేకర్స్ చేశారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్‌తో పాటు కీలక పాత్రలో కమెడియన్ సత్య కనిపించబోతున్నాడు. అనౌన్స్మెంట్ వీడియలో ఆయన కామెడీ నవ్వు తెప్పించింది. ఈ మధ్య కాలంలో సత్య నటించిన సినిమాలకు మంచి స్పందన దక్కుతోంది. అతడి కామెడీకి మంచి మార్కులు దక్కుతున్నాయి. అందుకే ఈ సినిమాలో ఆయన కామెడీ ఆకట్టుకునే అవకాశాలు ఉన్నాయి. కొరియన్ కనకరాజు సినిమాలో వరుణ్ తేజ్‌కి జోడీగా రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆమె షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం అందుతోంది. సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా కనిపించబోతుంది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు దక్ష నాగర్కర్. ఆ మధ్య తేజ సజ్జా, ప్రశాంత్ వర్మల కాంబోలో వచ్చిన జాంబీ రెడ్డి సినిమాలో హీరోయిన్‌గా నటించి మెప్పించిన దక్ష ఆ తర్వాత పలు సినిమాల్లో చిన్నా చితకా పాత్రల్లో కనిపిస్తూ వస్తుంది. ఆ మధ్య నాగార్జున, నాగ చైతన్య



సినిమా బంగార్రాజులో ప్రత్యేక పాటలో కనిపించడం ద్వారా మరింత పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆయన మాటను ఇప్పటికీ ఫాలో అవుతున్నా గత ఏడాది లవ్ మి, స్వాగ్ సినిమాల్లో నటించిన ఈ అమ్మడు తాజాగా కొరియన్ కనకరాజు సినిమాలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. హీరోయిన్‌గా కాకుండా ఒక ఐటెం సాంగ్‌లో ఈమె కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఈమధ్య కాలంలో ఐటెం సాంగ్స్‌లో హీరోయిన్స్ నటిస్తున్నారు. ఐటెం సాంగ్స్ చేసిన హీరోయిన్స్‌కి మంచి గుర్తింపు లభిస్తుంది. కనుక దక్ష నాగర్కర్‌కి కచ్చితంగా మంచి స్పందన వచ్చే అవకాశాలు ఉన్నాయి. మేర్లపాక గాంధీ మంచి కాన్సెప్ట్ ఓరియంటెడ్ సినిమాలను చేస్తాడనే టాక్ ఉంది.

# డాగ్స్‌తో బోల్డ్ నటి స్నేహం

సందీప్ కిషన్ జోరు చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. బోల్డ్ అండ్ డస్కీ బ్యూటీగా పేరున్న ప్రియా బెనర్జీ 2013లో చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది. అడవి శేష్ నటించి స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రమిది. కృష్ణ విజయ్, నారా రోహిత్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రంలోను ప్రియా బెనర్జీ నటించింది. ప్రియా అందచందాలు, గ్లామర్ డోస్ యూత్‌కి నచ్చినా, ఆ తర్వాత రేర్ గా ఛాన్సులొచ్చాయి. పలు తమిళ హిందీ చిత్రాల్లోను ప్రియా నటించింది. ప్రియా సోషల్ మీడియా ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. ఈ బ్యూటీ డాగ్స్ తో స్నేహంగా ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని ఫోటోలు వీడియోలను ఇన్‌స్టాలో షేర్ చేయగా, అవి వైరల్ గా మారుతున్నాయి. టీజర్ ఎలా ఉందంటే? ప్రేమికుల రోజున పెళ్లి: తాజా సమాచారం మేరకు బ్యూటీ ప్రియా బెనర్జీ పెళ్లి కబురు అందింది. ప్రముఖ నటుడు ప్రతిక్ పాటిల్ బబ్బర్ – ప్రియా బెనర్జీ కొంతకాలంగా డేటింగ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం రోజున వివాహం చేసుకోనున్నారు. ఈ పెళ్లికి ఇరు కుటుంబ సభ్యులు, కొద్ది మంది బంధుమిత్రులు మాత్రమే హాజరవుతారు. ఈ వేడుక ముంబై– బాంద్రాలోని ప్రతీక్ ఇంట్లో జరుగుతుందని భావిస్తున్నారు. ప్రతిక్ బబ్బర్ – ప్రియా బెనర్జీ నవంబర్



2023లో నిశ్చితార్థం చేసుకున్నారు. గత సంవత్సరం ప్రేమికులు బాంబే టైమ్స్ నిర్వహించిన వాలెంటైన్స్ స్పెషల్ ఇంటర్వ్యూలో కనిపించారు. ప్రియాతో ప్రతీక్ తొలి చూపులోనే ప్రేమలో పడిపోయానని ఇంటర్వ్యూలో చెప్పాడు.

## నివాస్ న్యూస్ సినిమా



నభానటేష్ హాట్ ఇన్ పింక్